క్లుప్తంగా

బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శిగా జయరాజు

మిర్యాలగూడ టౌన్ : బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్రకార్యదర్శిగా పట్టణానికి చెందిన దాసరాజు జయరాజును నియమిస్తూ బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు దాసు సురేశ్ శనివారం నల్లగొండ జిల్లా కార్యాలయంలో నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి, సమితి నాయకులు గండి వీరేంద్ర గౌడ్, నక్క వెంకన్న, కట్ల లక్ష్మణ్, పద్మ, నాగమణిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

త్రిపురారం : నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన అమరవాజి సైదులుకు సీఎంఆర్ఎఫ్ పథకంలో భాగంగా మంజూరైన రూ. 16,500 చెక్కును నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం మండల కేంద్రంలోని నిడమనూరు మార్కెట్ కార్యాలయంలో అందజేశారు. అలాగే త్రిపురారం మండల కేంద్రంలోని దుబ్బ కాలనీకి చెందిన కుమ్మరి సోమమ్మకు మంజూరైన రూ. 13700 చెక్కును మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి ఆయన నివాసంలో అందజేశారు.

25న గ్రామీణ వైద్యుల సంఘం వార్షికోత్సవం

కొండమల్లేపల్లి : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 25న నిర్వహించనున్న సుశ్రుత గ్రామీణ వైద్యులు 18వ వార్షికోత్సవ సభ పోస్టర్‌ను శనివారం మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాలకూరి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చాము దేవయ్య, పెరిక నాగరాజు, నరసింహాగౌడ్, ఉట్కూరు వేమన్‌రెడ్డి, యాదయ్య, స్వామి, నందీశ్వర్‌పాల్గొన్నారు.

కబడ్డీ జూనియర్ జిల్లా జట్ల ఎంపిక

హాలియా : జూనియర్ కబడ్డీ బాల, బాలికల జిల్లా జట్లను ఎంపిక చేసినట్లు కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బులోకరావు, కార్యదర్శి కర్తయ్యలు తెలిపారు. శనివారం పట్టణంలోని శ్రీ శ్లోకా స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. జిల్లాకు ఎంపికైన జట్లు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి మంచి పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పీడీ, పీఈటీ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేని బోరు అడ్డగింత

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్డులో ఓ ఎన్‌జీఓ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మరుగుదొడ్డి నిర్వహణకు గాను నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు పక్కనే బోరు వేస్తుండడంతో సమాచారం అందుకున్న తహసీల్దార్ హుస్సేన్ బోరును అడ్డుకున్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి డాకు నాయక్ తదితరులున్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలి

మిర్యాలగూడ అర్బన్ : ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్ అన్నారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గౌతం రెడ్డి, పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి ఉన్నారు.

పైసలిస్తేనే.. మీటర్లు

- రైతుల నుంచి బలవంతపు వసూళ్లు
- పెండింగ్‌లో విద్యుత్ మీటర్ల దరఖాస్తులు
- ఇబ్బందుల్లో అన్నదాతలు



మిర్యాలగూడ : ప్రజలకు ఎంతో అవసరమైన విద్యుత్ శాఖలో అవినీతి రాజ్యమేలుతుంది. ప్రతి పనికి పైసలిస్తేనే ఫైల్ ముందుకు పోతుండడంతో సామాన్య ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిబంధనల ప్రకారం అన్ని డాక్యుమెంట్లు సమర్పించినప్పటికీ లంచం ఇవ్వనిదే పని జరగకపోవడంతో అధికారుల తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు గాను రైతులకు ఉపయోగపడే విద్యుత్ మీటర్ల మంజూరులో అవినీతి పెరిగిపోతుంది. పైసలిస్తేనే మీటర్ మంజూరు చేసే స్థాయికి చేరిపోయింది. పైసలు ఇవ్వని పక్షంలో మీటర్లు మంజూరు కాక కార్యాలయంలోనే వేలాది మీటర్లు మంజూరుకు నోచుకోకుండా మూలుగుతున్నాయి.

పెండింగ్‌లో 4072 దరఖాస్తులు

విద్యుత్ శాఖ మిర్యాలగూడ డివిజన్‌లో వ్యవసాయ విద్యుత్ మీటర్ల కోసం 4072 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ శాఖ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడపట్టణం -1, మిర్యాలగూడపట్టణం -2, మిర్యాలగూడ రూరల్, త్రిపురారం, వేములపల్లి, అడవిదేవులపల్లి, మాడ్గులపల్లి, దామరచర్ల మండలాలు ఉన్నాయి. ఈ మండలాల పరిధిలో ఇప్పటి వరకు వ్యవసాయ మీటర్ల కోసం 4072 దరఖాస్తులు గతేడాది కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో ఎస్టిమేషన్ దశలోనే 933 దరఖాస్తులు, పేమెంట్ చెల్లింపులో 912 దరఖాస్తులు, వర్క్ ఆర్డర్ ఇవ్వడంలో 2034 దరఖాస్తులు, మీటర్ మంజూరు చేయడంలో 193 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో ఎస్టిమేషన్ దశలో అత్యధికంగా త్రిపురారం మండలంలో 273 దరఖాస్తుల పెండింగ్ ఉండగా అత్యల్పంగా మిర్యాలగూడ టూటౌన్‌లో రెండు దరఖాస్తులు ఎస్టిమేషన్ దశలో పెండింగ్‌లో ఉన్నాయి. వర్క్ ఆర్డర్ ఇవ్వడంలో మిర్యాలగూడ మండలంలో అత్యధికంగా630 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. రెండో స్థానంలో త్రిపురారం మండలం 426 దరఖాస్తులు ఉండగా మూడో స్థానంలో మాడుగులపల్లి మండలం 330దరఖాస్తు ఉన్నాయి. ఆ తరువాత వేములపల్లి మండలం 284 దరఖాస్తులు, దామరచర్ల 226 దరఖాస్తులు, అడవిదేవులపల్లి 124 దరఖాస్తులు ఉన్నాయి. ఆ తరువాత మిర్యాలగూడ వన్ టౌన్‌లో పది దరఖాస్తులు, టూటౌన్‌లో నాలుగు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

మమూళ్లు ఇవ్వాల్సిందే..

వ్యవసాయ మీటర్ మంజూరు కావాలంటే వ్యవసాయ అధికారులకు మామూళ్లు ఇవ్వాల్సిందే. ఒక్క మీటర్‌కు రూ.10వేలు తగ్గకుండా వసూలు చేస్తుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైసలిస్తేనే వర్క్ ఆర్డర్ రిలీవ్ చేయడం ఆ తరువాత మీటర్ మంజూరు చేయడం వంటివి చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా మీటర్ కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు తప్పనిసరిగా విద్యుత్ ఏఈను కలవాలని నిబంధన పెట్టారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ అధికారులు పరిశీలించే అవకాశం ఉన్నప్పటికీ ఏఈ కలవాలనే నిబంధనలను పెట్టి వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పైసలు ఇవ్వని కారణంగా వేలాది దరఖాస్తులు వర్క్ ఆర్డర్ ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా మిర్యాలగూడ మండలంలో 630 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడంపై ఆ అధికారి అవినీతికి అర్థం పడుతుంది. ప్రస్తుతం నాగార్జునసాగర్ ఎడమకాల్వకు సాగునీరు విడుదల కావడంతో ఆ నీటితోనే రైతులు పంటలను సాగు చేసుకుంటున్నారు. దీంతో వ్యవసాయ మీటర్లు అంతగా అవసరం ఉండడం లేదు. ఈ నేపథ్యంలో మీటర్లు మంజూరు కోసం రైతులు అధికారిని కలవలేకపోతున్నారని, అందుకే వందలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఉన్నతాదికారుల మాటలను కిందిస్థాయి అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

మా దృష్టికి రాలేదు

వ్యవసాయ విద్యుత్ మీటర్ల మంజూరులో అవినీతి జరుగుతున్న విషయంపై డివిజన్‌కు చెందిన ఏడీఈలు రవికుమార్, రవీంద్రరెడ్డిలను వివరణ కోరగా అలాంటిదేమి లేదని చెప్పారు. మెటీరియల్ లేక దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మీటర్ మంజూరుకు డబ్బులు డిమాండ్ చేయడం విషయం తమ దృష్టికి రాలేదన్నారు.

ఘనంగా వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు



పెద్దఅడిశర్లపల్లి : అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద కేక్ కట్ చేస్తున్న అభిమానులు



చింతపల్లి : వృద్ధాశ్రమంలో బియ్యం పంపిణీ చేస్తున్న అభిమానులు



త్రిపురారంలో..

చింతపల్లి : ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శనివారం మండల కేంద్రంలో జగన్ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బియ్యం, కూరగాయలు తదితర సామగ్రిని వృద్ధాశ్రమానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పానుగంటి రాము, భోగరాజు మధుసూదన్, చాట్ల కిషన్, కొప్పుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపలి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, జనహృదయనేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శనివారం మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద వైఎస్ జగన్ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిమడుగు నెల్సన్, అమరేందర్‌రెడ్డి, తూటిపల్లి నాగేష్, బుయ్య కోటి, దామోదర్, గాలిబ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, బొల్లు సతీష్, ఉప్పల కోటి, అజీజ్, కోటేష్, మహేష్, గోవర్ధన్ ఉన్నారు.

అడదేవులపల్లి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శనివారం వైఎస్ రాజశేఖరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు మనోహర్, గోపి, మధు, ఈశ్వర్‌రెడ్డి, పేర్ల రామాంజనేయులు, సైదయ్య, బంగారు రాజు తదితరులున్నారు.

త్రిపురారం : మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకను ఆయన అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం పేదలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నియోకవర్గ నాయకుడు, వీరాభిమాని బురాన్, చంటి, గౌతమ్, అరుణ్, బ్రహ్మీ, సాయి, రంజాన్, వేణు, శంకర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



వేములపల్లి : విద్యార్థి నవీన్‌కు ఆర్థిక సాయం అందజేస్తున్న మధుసూదన్

పెద్దవూర : ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మృతి చెందిన మండలంలోని బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు తుడుం రామలింగయ్య కుటుంబానికి అతడి ఎస్ఎస్సీ 1998 బ్యాచ్‌కు చెందిన క్లాస్‌మేట్స్ శనివారం ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా తుడుం రామలింగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ వంతు సాయంగా రూ.25వేలను ఆర్థిక సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో రామలింగయ్య, గోవిందరాజు, కృష్ణయ్య, రెబెల్లి రాజు, తిరుమల్, శివశంకర్ బి, రవి, శ్రవణ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : ఇటీవల రోడ్డు ప్రమాదంలో అకాల మృతి చెందిన మండలంలోని బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దారం పరమేష్, దుబ్బ అంజయ్య, తుడుం రామలింగయ్యల కుటుంబాలకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. శనివారం మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మాజీ వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, నాయకులు నడ్డి లింగయ్య, రాకేష్, రాంరెడ్డి, బాలయ్య పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని గాంధీనగర్‌లో దాసరి సతీష్ పూరి గుడిసె షాట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. దీంతో శనివారం గాంధీనగర్‌కు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక చేయూత

వేములపల్లి (మాడుగులపల్లి) : మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలో పేద విద్యార్థి నవీన్ చదువులకు గాను గ్రామానికి చెందిన శ్రీ సోమేశ్వర ధార్మిక పరిషత్ అధ్యక్షుడు, శివాలయ కమిటీ చైర్మన్ గజ్జి మధుసూదన్ అమృతవల్లి దంపతులు శనివారం రూ.10వేలను అందజేశారు. ఈ సందర్భంగా గజ్జి మధుసూదన్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన నవీన్ తన బీటెక్ చదువుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడన్న విషయం తెలుసుకొని ఏడాదికి రూ.10వేల చొప్పున నాలుగేళ్లగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాదికి గాను రూ.10వేలు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గజ్జి మధుసూదన్‌కు నవీన్ కృజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వెంకటాచారి, ప్రసాద్, లచ్చయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ఏసు జననం ప్రపంచానికి మార్గదర్శకం

నాగార్జునసాగర్: ఏసు జననం ప్రపంచానికి ఒక మార్గదర్శకమని ఎస్ఐ సంపత్‌గౌడ్ అన్నారు. శనివారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్‌కాలనీ సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా, శాంతి సర్వభౌమత్వానికి ప్రతీకగా జరుపుకునేదే క్రిస్మస్ అని అన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన పశువుల పాక చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు చేసిన డ్యాన్స్‌లు, నాటికలు, సరదా ఆటల పోటీలు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సిస్టర్ లలిత, కరస్పాండెంట్ సిస్టర్ మతీనా, క్లారా, శివకుమార్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయాలి

మిర్యాలగూడ : సీపీఐ ఆవిర్భవించి ఈనెల 26న నాటికి వందేళ్లు పూర్తి అవుతన్న సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే పార్టీ బహిరంగ సభను అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ధీరావత్ లింగానాయక్‌లు అన్నారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూస్వామ్య, పెట్టుబడిదారుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నా రు. ఈ కార్యక్రమంలో ఎండీ.సయ్యద్, ధనావత్ శాంతి, వెంకన్న, కోటయ్య, ఉదయ్, ప్రసాద్ ఉన్నారు.

కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం



పాఠశాలకు సౌండ్ బాక్స్ అందజేస్తున్న కోటయ్య

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఎంఈఓ బాలాజీనాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ధీరావత్ బుజ్జిలింగానాయక్‌లు అన్నారు. శనివారం దామరచర్ల మండలం కల్లెపల్లి జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పాఠశాలకు రూ.50వేల విలువ గల సౌండ్ సిస్టం, జాతీయ నాయకుల చిత్రపటాలను పాఠశాలలకు బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందాలనే దృక్పథంతో బోధనోపకరణాలు, స్టడీ మెటీరియల్స్, మౌలిక సౌకర్యాలను కల్పిస్తూ గత దశాబ్దకాలంగా సేవలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ సభ్యుడు గుడిపాటి కోటయ్యను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శారదాపాచునాయక్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, శ్రీదేవి, గురువారెడ్డి, లక్ష్మారెడ్డి, కవిత, నాగరాజు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



డిండి: మహాసభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు



గుర్రంపోడు : పోస్టర్లను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

డిండి : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28, 29, 30వ తేదిల్లో నిర్వహించే టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఆరో విద్యా వైజ్ఞానిక మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను ఆ సంఘం నాయకులు శనివారం స్థానిక జెడ్పీహైస్కూల్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రామారావు, పవన్, తిరుపతయ్య, యాదయ్య, జహీరొద్దిన్, సుజాత, ధనమ్మ, అనిత పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి

పెద్దఅడిశర్లపల్లి : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28, 29, 30వ తేదీల్లో నిర్వహించనున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆరో మహా సభలను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు పగిళ్ల సైదులు, చిన్న వెంకన్నలు కోరారు. మంగళవారం గుడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు వెంకటయ్య, శ్రీనివాస్, యూటీఎఫ్ మండల అధ్యక్షులు సీహెచ్ వెంకటయ్య, జీవన్ కుమార్,కార్యదర్శులు జైపాల్,సురేష్, నాయకులు వై. శ్రీనివాస్, శివయ్య,రమణమ్మ, వెంకటేశ్వర్లు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) ఆరో విద్యా వైజ్ఞానిక మహాసభల పోస్టర్‌ను శనివారం మండలంలోని కొప్పోలు జెడ్పీహెచ్ఎస్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కోదాటి మధుసూదన్ మాట్లాడుతూ ఈ నెల 28, 29, 30 తేదీల్లో మూడు రోజుల పాటు నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించనున్న మహాసభలకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నోముల యాదగిరి, బల్లెం పాండరయ్య, మంగ్లా నాయక్, సైదులు, యాదగిరి, సురేష్, విజయేందర్, విజయనిర్మల పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28, 29 తేదీల్లో నిర్వహించనున్న టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర 6వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాసచారి కోరారు. ఈ మేరకు శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.భాను, ప్రకాష్, సంజీవ్‌కుమార్, చిన్న ముత్యాలు, నజీర్, శ్రీదేవి, శోభారాణి, కోటయ్య, నరేందర్, శ్రీధర్, మధుసూదన్, నాగార్జున, సుధాకర్ పాల్గొన్నారు.

జీవితంలో గణితం ఒక భాగమే



హాలియా : న్యూకిడ్స్ పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను పరిశీలిస్తున్న మానాది రవీందర్



కొండమల్లేపల్లి : ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

హాలియా : పట్టణంలోని న్యూకిడ్స్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మానాది రవీందర్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణితం మనందరి నిత్య జీవితంలో మమేకమైందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించన గణిత ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మానాది శ్రీలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణిత ఉపాధ్యాయుడికి సన్మానం

మిర్యాలగూడ టౌన్ : శ్రీనివాసన్ రామానుజన్ జయంతి సందర్భంగా శనివారం స్థానిక గాంధీ పార్క్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాల గణిత ఉపాధ్యాయుడు రాంరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కురవ, గణిత ఉపాధ్యాయులు రామ్‌రెడ్డిలు ఉపాధ్యాయులు ప్రవీణ్, పార్వతి, వెంకటర మణాచారి, ఎలిషా, శ్రీనివాస్‌రెడ్డి, నిర్మల, రజిత, రజియాబేగం, సలిమాబేగం, సరిత, సంధ్య, పద్మ, జ్యోతి, రమేష్ తదతరులు పాల్గొన్నారు.

ఆదిత్య పాఠశాలలో..

పట్టణంలోని ఆదిత్య పాఠశాలలో శనివారం గణిత శాస్త్ర పితమహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనితతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పలు అంశాలపై పోటీలు నిర్వహించారు. రంగోలి, క్విజ్, వ్యాసరచన పోటీలు, పాటలు, గణిత ఆధారిత ఎగ్జిబిషన్‌తో పలు అంశాలపై పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు ఎంఈఓ నాగేశ్వర్‌రావు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

త్రిపురారం : మానవ జీవితంలో గణిత శాస్త్రం అనేది ఒక భాగమేనని హెచ్ఎం దామెదర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవంలో రామానుజన్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రదర్శను తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో క రస్పాండెంట్ వెంకట్ రెడ్డి, మహేష్, వెంకట్, సైదయ్య, నాగరాజు, ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

తినుబండారులపై అప్రమత్తంగా ఉండాలి



పెద్దవూర : ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : బయట తినుబండారులు పిల్లలు తినకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి బాలునాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని గాంధీపార్క్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఆహార దినోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అనంతరం ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కురవ, ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి, ప్రవీణ్, పార్వతి, వెంకటరమణాచారి, పీఈటీ కిరణ్‌కుమార్‌లు తదితరులున్నారు.

మిర్యాలగూడ : రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆహారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ధర్మానాయక్, ఏఏసీసీ చైర్మన్ భవాని పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారి వెంకటేశ్వర్లు, సోమరాజు, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్, కృష్ణకాంత్‌నాయక్, తావుర్యా, సంతోష్, అనిత, జ్యోతి, అశ్విని పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్

పెద్దవూర : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇంటివద్ద తయారు చేసుకుని వచ్చిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. రకరకాల వంటకాలతో పాటు పలు కూరగాయలు, పండ్లు, పౌష్టికాహారాన్ని అందించే డ్రైఫ్రూట్స్‌తో తయారు చేసిన స్వీట్లు, లడ్డూలు, ఉలువచారు వంటి ఐదారు రకాల సాంబార్‌లను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల జీహెచ్ఎం, ఎంఈఓ తరి రాములు మాట్లాడారు. ఉత్తమ వంటకాలను తీసుకువచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణయ్య, శంకర్, రూపారెడి ఉన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని 20వ వార్డు రెడ్డికాలనీలోని శ్రీకోదండ రామాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ఆలయం చుట్టూ స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో స్థానిక కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి దగ్గరుండి లైట్లు వేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శేఖర్ రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే సహకారంతో పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే కూడా పారదర్శకంగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, జనార్ధన్, సంతోష్‌రెడ్డి, దేశిడి కిశోర్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, శ్యాంసుందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

క్లుప్తంగా

బీజేపీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి


మాట్లాడుతున్న పెదమాం భరత్

వేములపల్లి: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్ అన్నారు. శుక్రవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం బూత్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోడిరెక్క రవి, ఆలకుంట్ల మహేష్ ఈట మహేష్, పెదమాం నాగరాజులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పెదమాం వెంకన్న, పెదమాం ప్రసాద్, లవయ్య, ఇరుగుదిండ్ల నరేష్, పెదమాం వెంకటేశ్వర్లుఉన్నారు.

బడ్జెట్ సమావేశాల్లో వేతనం నిర్ణయించాలి

దేవరకొండ: ఫిబ్రవరిలో జరుగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు రూ.18వేలు వేతనం అమలుకు నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ కోరారు. శుక్రవారం దేవరకొండలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 31వరకు జరుగనున్న రాష్ట్రవ్యాప్త బస్సుజాతాకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడా రు. కార్యక్రమంలో నల్ల వెంకటయ్య,బిజిలి లింగయ్య,విమల,కోటమ్మ,పద్మ,అంజలి,మమత,తదితరులున్నారు.

చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న బాంకు మేనేజర్

పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లి మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన రమావత్ శ్రీధర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు.అతని పేరు మీద మంజూరి అయిన ప్రమాద బీమా చెక్కును శుక్రవారం ఏపీజీవీబీ బాంకు అధికారులు అతని భార్య సునితకు రూ.20 లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బాంకు రీజనల్ మేనేజర్ విజయ్‌భాస్కర్,మేనేజర్ షేక్ షమీమ్,భాష, రాజశేఖర్‌రెడ్డి, జగదీష్‌కుమార్ ఉన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు


కౌన్సిలర్‌ను సన్మానిస్తున్న సభ్యులు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మిరాకిల్ వర్కర్స్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ కోనేరు ప్రభుప్రసాద్ దైవసందేశాన్ని అందించారు. కార్యక్రమంలో పాస్టర్ కాశిప్రభు, దయాపతి,ప్రభాకర్,సాలయ్య,అచ్చుత్,శ్రీను,తదితరులున్నారు.

దాతల సహకారం మరువలేనిది

దేవరకొండ: దేవరకొండ పట్టణ శివారులోని శ్రీ భక్త మార్కేండేయ స్వామి దేవాలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని ఆలయ కమిటీ సభ్యులు అన్నారు.దేవాలయ ప్రాంగణంలో తన స్వంత ఖర్చుతో బోరు వేయించి, బోరు మోటర్ అందించిన స్థానిక కౌన్సిలర్ కొండ్ర మల్లీశ్వరీశ్రీశైలంయాదవ్‌ను శుక్రవారం శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొ ందించుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు,వనం జగదీష్, చంద్రమౌళీ,పున్న శైలజ, చంద్రమౌళీ, శ్రీను,మణిదీప్ ఉన్నారు.

కేజీబీవీ ఎదుట నిరసన

అడవిదేవులపల్లి : సమగ్ర ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తుండటంతో విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని, ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరీ వీడాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులతో కలిసి పుస్తకాలను పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాజు, శ్రీను, రవి, కిరణ్, సంపత్ ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

చింతపల్లి:మండల పరిధిలోని కురుమేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ 6వ రాష్ట్ర మహాసభల పోస్టరును ఆ సంఘం జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి, మండల అధ్యక్షుడు సిలివేరు నారాయణ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి ముసుకు ఆనంద్ బాబు, ఉపాధ్యక్షురాలు మెట్టు స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు వేణు ,చంద్రయ్య, మంజుల, మంజుశ్రీ, పద్మ, ఫర్జానా, శ్రీలత, సుజాత ,జయలక్ష్మి, సునీత పాల్గొన్నారు.

పంచాయతీ భవనాలకు మోక్షమెప్పుడో

- సొంత భవనాలు లేక అద్దె ఇళ్లల్లో నిర్వహణ
- అసౌకర్యాల నడుమ ఇబ్బంది పడుతున్న అధికారులు, సిబ్బంది


తేనపల్లితండాలో పాఠశాల గదిలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయం

గుర్రంపోడు : ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. కొన్నిచోట్ల దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. అవి ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. కొత్తగా ఏర్పడిన పంచాయతీలు పెంకుటిళ్లు, పాఠశాల తరగతి గదులు, వంటగదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్లు ఇలా ఎక్కడ ప్రభుత్వ భవనాలు ఖాళీగా ఉంటే అక్కడే కొనసాగుతున్నాయి. ఈ భవనాల్లో సరైన మౌలిక వసతులు లేక చాలాచోట్ల అధికారులు, సిబ్బంది అవస్థలు పడుతున్నారు. జిల్లాలోనే గుర్రంపోడు మండలంలో అత్యధికంగా 16నూతన గ్రామపంచాయతీలు ఏర్పడ్డాయి. దీంతో మండలంలో గ్రామపంచాయతీల సంఖ్య మొత్తం 37కు చేరింది. గతంలో 21గ్రామపంచాయతీలకు ఉపాధిహామీ నిధులతో సొంత భవనాలు నిర్మించారు. ఒక్కో గ్రామపంచాయతీ భవనాన్ని రూ.16లక్షలతో నిర్మించారు. ఆ తర్వాత గత ప్రభుత్వ హయాంలో 11గ్రామపంచాయతీలకు రూ.20లక్షలు ఉపాధిహామీ పథకం కింద మంజూరు చేశారు. నిధులు సరిపోవని, సరిగా బిల్లులు రావడం లేదని అప్పట్లో గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలు చేపట్టడానికి సర్పంచ్‌లు ముందుకు రాలేదు. దీంతో అద్దె భవనాల్లో వసతులు లేని ఇళ్లల్లో నిర్వహిస్తున్నారు. మండలంలో జూనూతుల, లక్ష్మీదేవిగూడెం, గుర్రంపోడు గ్రామపంచాయతీల్లో కార్యాలయ భవనాలు పిల్లర్ల స్థాయిలో నిలిచిపోయాయి. బిల్లులు రావడం లేదని అప్పట్లో సర్పంచ్‌లు పనులను మధ్యలోనే నిలిపివేశారు.

రికార్డులకు రక్షణ కరువు

పంచాయతీ రికార్డులను భద్రపర్చడంలోనూ కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమైన రికార్డులను సర్పంచ్‌ల ఇళ్లలోనూ తమ వద్దనో ఉంచుకోవాల్సి వస్తుందని అంటున్నారు. గ్రామాల్లో స్థానికంగా ఉండని, వలసవెళ్లిన వారి ఇళ్లలో గ్రామపంచాయతీ కార్యాలయాలు నిర్వహిస్తుండడంతో కార్యదర్శులు నీటివసతి, మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. మొదట్లో పంచాయతీ కార్యాలయాలకు ఇళ్లను ఇచ్చిన వారు ఖాళీ చేయాలని అంటుండటంతో మరో ఇంటిని వెతుక్కోవాల్సి వస్తుందని కార్యదర్శులు వాపోతున్నారు. తరుచూ గ్రామపంచాయతీ సమావేశాలు నిర్వహించాల్సి వస్తున్నందున ఇరుకైన గాలి, వెలుతురు లేని గదుల్లో, రోడ్లపై సమావేశాలు నిర్వహించడం ఇబ్బందిగా మారుతుందని, గ్రామపంచాయతీ ఫర్నీచర్‌కు రక్షణ లేకుండా పోతుందని కార్యదర్శులు వాపోతున్నారు. మండలంలోని చామలోనిబావి గ్రామపంచాయతీ కార్యాలయానికి అద్దె భవనం లభించక ఇరుకైన పాఠశాల వంటగదిని పంచాయతీ కార్యాలయంగా వినియోగిస్తూ ఆరుబయట సమావేశాలు జరుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సొంత భవనాలు లేని గ్రామపంచాయతీలకు నూతన భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం



గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాలు ఉపాధిహామీ నిధులతో నిర్మించేందుకు గతంలో సర్పంచ్‌లు ముందుకు రాలేదు. ఈసారి కొత్తగా సర్పంచ్‌లు వస్తే గ్రామపంచాయతీ భవన నిర్మాణాలపై శ్రద్ధ చూపే అవకాశం ఉంది. మండలంలో నిలిచిన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించాం.

– శ్రీనివాసరావు, పీఆర్ ఏఈ

అమిత్ షా వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి


నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

దేవరకొండ: భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.శుక్రవారం దేవరకొండ పట్టణంలో సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, కేవీపీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు.అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో చినపాక లక్ష్మీనారాయ ణ,నల్ల వెంకటయ్య,కంభంపాటి శంకర్,బిజిలి లింగయ్య,నరేష్,బుడిగ వెంకటేష్,నల్ల శ్రీను,జ్యోతి,అబ్రహం,భద్రమ్మ,శంకరయ్య,ఆంజనేయులు,తదితరులు న్నారు.

అమిత్‌షా క్షమాపణలు చెప్పాలి

వేములపల్లి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను పార్లమెంట్‌లో అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్‌షా వెంటనే క్షమాపణలు చెప్పాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పతాని శ్రీను, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, వడ్డెగాని సైదులు, రెమడాల భిక్షం, మురళి, సోమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

మిర్యాలగూడ అర్బన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేద్కర్‌పై అనుచిత వ్యాక్యలపై పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఎండి.వదూద్, పల్లా బిక్షం, వీరన్న, సుమాన్, నాగేశ్వర్‌రావు, తరుణ్, చారి తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ


అన్నదానం చేస్తున్న సామేల్ మరియమ్మ దంపతులు

మిర్యాలగూడ: మండలంలోని ఆలగడప గ్రామంలో స్థానిక సంగ కాపరి సామేల్ మరియమ్మ దంపతులు, పాస్టరమ్మ విజయరాణి, సంఘ పెద్దల సహకారంతో సీయోను ప్రార్థన మందిరంలో గురువారం రాత్రి పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన టీఎస్ఆర్ తురక నాగరాజు బ్రదర్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మునీర్ పాల్గొన్నారు.

ఏపీజీవీబీ ఇకపై తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు

గుర్రంపోడు : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు(ఏపీజీవీబి)గా సేవలు అందిస్తున్న బ్యాంక్ పేరు ఇకపై తెలంగాణగ్రామీణ బ్యాంకుగా మారనుందని స్థానిక బ్రాంచి మేనేజర్ సురేంద్రబాబు తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో బ్యాంకు ఆవరణలో గవిలేకరులతో మాట్లాడారు. ఈ మార్పు వల్ల ఏర్పడే సాంకేతిక పరమైన సమస్యల కారణంగా బ్యాంక్ ఏటీఎంలు కార్డులు మార్చుకోవాలని, మొబైల్ బ్యాంకింగ్ కూడ మారుతుందని అన్నారు. ఈ నెల 28 నుంచి 31 వరకు మార్పులు చేర్పులు ఉంటాయని, అపుడు బ్యాంకింగ్ సేవలో అంతరాయం ఉంటుందని అన్నారు. ఖాతాదారులు అత్యవసర లావాదేవీలన్నీ డిసెంబర్ 27లోగా లోగా పూర్తి చేసుకోవాలని సూచించారు.

బీజేపీ బూత్ కమిటీల ఎన్నిక

డిండి: బీజేపీ పట్టణ నాలుగు బూత్ కమిటీలను ఆ పార్టీ నాయకులు మండల కేంద్రంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతావత్ లాలూనాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బూత్ అధ్యక్షుడిగా మాదమోని అమృత్, కటికర్ల అంజి, బాధమోని సాయిగౌడ్, నగేష్‌లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి.కృష్ణ, రమేష్, సైదా, సంతోష్, రాఘవేంద్ర, సాయి, శ్రీను, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల ముందస్తు అరెస్టు


పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు

మిర్యాలగూడ అర్బన్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో అసెంబ్లీ పేరుతో అసెంబ్లీ ముట్టడికి బలుదేరుతున్న ఆటో యూనియన్ కార్మికులను శుక్రవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ నాజర్ అలీ మీర్జా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం వలన ట్రాన్స్‌పోర్టు రంగం పూర్తిగా దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టు అయిన వారిలో ఆటో డ్రైవర్లతో పాటు పలు సంఘాల యూనియన్ నాయకులున్నారు.

ఆటో యూనియన్ నాయకుల ముందస్తు అరెస్టు

నాగార్జునసాగర్: బీఆర్ఎస్ పార్టీ ఆటో ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా నాగార్జునసాగర్ పోలీసులు ఆటో ట్రేడ్ యూనియన్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. వారిలో బీఆర్ఎస్ కౌన్సిలర్ రమేష్‌జీ, లక్ష్మణ్‌నాయక్, సత్యనారాయణ, రామస్వామి, శ్రీను, షేక్ నజీర్, శ్రీను, మన్సూర్, నాగరాజు, శరత్, బద్రి, కిషోర్ ఉన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వేములపల్లి(మాడ్గులపల్లి): ఎన్నికల సమయంలో ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రుణమాఫీని కేవలం 40శాతం మందికే అందించడంతో మిగతా రైతులు ఆందోళనలో ఉన్నారని, రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంతో రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన విధంగా రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలనిన్నారు. కార్యక్రమంలో కృష్ణయ్య, నాగ్య, భూపతిరెడ్డి, సీతారాం, కట్టా సతీష్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

బస్సు సర్వీసు నడిపించాలని డీఎంకు వినతి


వినతిపత్రం ఇస్తున్న విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : అడవిదేవులపల్లి మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సులను నడిపించాలని కోరుతూ శుక్రవారం ఆర్టీసీ డీపో మేనేజర్ గంగుల రాంమోహన్‌రెడ్డికి అడవిదేవులపల్లి ఫ్రెండ్స్ ఫరెవర్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సాయం సైదయ్య, శ్రీరామదాసు కనకాచారి, నల్లగొడుగు సైదయ్య, రాంబాబు, జానీపాష, మహేష్ తదితతరులున్నారు.

సంక్షిప్త సమాచారం

సీపీఐ విరాళాల సేకరణ

డిండి: భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 30న జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆ పార్టీ నాయకులు విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో బి. వెంకటరమణ, తూం బుచ్చిరెడ్డి, మైనొద్దిన్,మండల కార్యదర్శి కనకాచారి, శైలేష్, విజయేందర్‌రెడ్డి కేశవులు, ఉస్సేన్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ వార్డెన్లను నియమించాలి

మిర్యాలగూడ అర్బన్: గురుకులాలకు రెగ్యులర్ వార్డెన్‌లను నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్ అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని గురుకులాల్లో సర్వే నిర్వహించిన అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జగన్, సైదానాయక్, వీరన్న పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

వేములపల్లి : రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కట్టా మల్లేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆటో కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో అయూబ్, కాట్రగడడ రాజ గోపాల్ రావు, మట్టయ్య, రామస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

మిర్యాలగూడ: పట్టణంలో జరుగుతున్న భూగర్భ డ్రెయినేజీ ప్రాజెక్టు, మిషన్‌భగీరథ లింకేజీ పనులను వేగవంతం చేయాలని పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పనుల పురోగతిని పరిశీలించారు.

షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ పట్టణంలోని 35వ వార్డు గాంధీనగర్‌లో శుక్రవారం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కావడంతో దాసరి సతీష్ స్వప్నలకు గృహం పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణు గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రామకృష్ణలు సంఘటన వద్దకు చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాసరి సతీష్, స్వప్నల కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందనితెలిపారు. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని , ఆ కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం చేస్తామని అన్నారు.

బాధిత కుటుంబానికి రూ.2వేల సాయం

పట్టణంలోని 35వ వార్డు గాంధీనగర్‌లో గుడిసె దగ్ధం అయింది. ఈ విషయం తెలుసుకున్న కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొడిరెక్క మల్లయ్య ఆధ్వర్యంలో రెండు వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. కార్యక్రమంలో రెమడాల పరశురాములు, దైద దేవయ్య, ఏసు బాబు, చిలుముల వెంకన్న తదితరులులన్నారు.

ఆర్థికసాయం అందజేత

పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన దాసరి సతీష్‌కు చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తుషార్ట్ సర్క్యూట్‌కు గురై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ మాలంపాటి నారాయణ్ అమిత్ సొంత నిధులలో నుంచి శుక్రవారం 25 వేల ఆర్థికసాయం అందజేశారు. సబ్ కలెక్టర్‌కు గాంధీనగర్ వాసులు, బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

సర్వేపారదర్శకంగా నిర్వహించాలి


సమావేశంలో మాట్లాడుతున్న డబ్బికార్ మల్లేష్

మిర్యాలగూడ: ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం రోజుల నుంచి రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహిస్తున్నందున అధికారులు సర్వేను పారదర్శకంగా నిర్వహించి ఇల్లు లేని నిజమైన పేదలు ఎంపికయ్యేలా కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి వినోద్‌నాయక్, కోటిరెడ్డి, పాపానాయక్, దయానంద్, ఖాజా మోహిద్దిన్, సుబాని, కాంతారావు, విజయ్, మట్టారెడ్డి, చంద్రకళ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు


భూమి పత్రాలు పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

మిర్యాలగూడ: ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని ఆలగడప గ్రామ శివారులోని సర్వే నెం.833లో ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. ఇట్టి సర్వే నెంబర్‌లోని భూమిని ఆక్రమించడానికి కొందరు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం రావడంతో సబ్ కలెక్టర్ ప్రభుత్వ భూమిని పరిశీలించి ఆక్రమణదారుల పట్ల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెంట తహసీల్దార్ హరిబాబు, ఆర్ఐ సత్యనారాయణ ఉన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి


వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

మిర్యాలగూడ అర్బన్: టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మోర్తాల శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని బకల్‌వాడీ పాఠశాలలో మహాసభల వాల్‌పోస్టర్లను ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ నెల 28, 29 30 తేదిలలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మిగార్డెన్స్ వద్ద నిర్వహించే మహాసభలకు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్‌రావు, సీనియర్ పాత్రికేయులు కె.శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జాయింట్ కార్యదర్శి ఆయుషె ఘోష్ ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహాసభలకు ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో హాజరై విజయంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడిరెక్క జయరాజు, ప్రధాన కార్యదర్శి ఎండి.సాజిద్ అలీ, శివ, నెహ్రు, శ్రీనివాస్, మాధవి, దేవి, శైలజ, అజ్మత్‌అలీ, వెంకటయ్య, సైదులు, దయాకర్‌రెడ్డి, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలని వినతి


తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ: ప్రభుత్వం వానాకాలం, యాసంగి పంటలకు గాను రైతు భరోసా నిధులను ఒకేసారి విడుదల చేసి యాసంగి పంట పెట్టుబడులకు రైతుల ఖాతాల్లో జమా చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. గురువారం దామరచర్ల తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయకపోవడంతో రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీలకు డబ్బులు తీసుకొచ్చి వ్యవసాయం చేస్తున్నారని దీంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా రుణమాఫీ కాని రైతులకు వెంటనే రూ.2లక్షలను వారి ఖాతాల్లో జమా చేయాలన్నారు. కార్యక్రమంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఎర్రనాయక్, కోటిరెడ్డి, చంద్రకళ, పాపానాయక్, వినోద్‌నాయక్, దయానంద్, ఖాజా మోహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు


మాట్లాడుతున్న తహసీల్దారు హరిబాబు, సీఐ నాగార్జున

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీ పరిసరాల్లో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని తహసీల్దారు హరిబాబు, టూటౌన్ సీఐ నాగార్జున హెచ్చరించారు. శుక్రవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలో ప్రభుత్వ భూమి ఒక్క ఇంచు ఆక్రమణకు గురైనా సహించేది లేదన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించినా, ఆక్రమణకు సహాకరించినా, హెచ్చరిక బోర్డులను తొలగించిన, అధికారులకు వీధులకు అటంకాలు కలిగించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నట్లు మాకు ఎలాంటి సమాచారం అందినా కూడా ఆ భూములపై సమగ్ర విచారణ జరిపించి ఆ భూములు ప్రభుత్వ భములు అయితే స్వాధీనం చేసుకుంటామని అన్నారు.

ప్రజల కోసం తపించే వ్యక్తి భిక్షం యాదవ్


నివాళులర్పిస్తున్న కేతావత్ శంకర్‌నాయక్

మిర్యాలగూడ టౌన్ : ప్రజల కోసం నిత్యం తపించే వ్యక్తి నల్లమెట్ల భిక్షం యాదవ్ అని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, చిరుమర్రి కృష్ణయ్య, టీడీపీ రాష్ట్ర నేత టీటీపీ నేత జడరాములు యాదవ్, మిర్యాలగూడ యాదవ సంఘం నేత కె. శ్రీనివాస్, పగిడి రామలింగయ్యయాదవ్ అన్నారు. మిర్యాలగూడ మండలం బచ్చరిగడ్డలోని ఆయన నివాసంలో నల్లమెట్ల భిక్షం యాదవ్ భౌతికాయం వద్ద నివాళులర్పించారు. భిక్షం ఆకాల మృతి పట్ల సీపీఐ, బీసీ సంఘాల నేతలు శుక్రవారం ఆయన మృతదేహానికి నివాళలర్పించారు. కార్యక్రమంలో దూళిపాల ధనుంజయనాయుడు, శ్రీనివాస్, బంటు వెంకటేశ్వర్లు, బిల్లా కనకయ్య, జడ మల్లయ్య, పసుపులేటి సోమయ్య, వలపట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ విడుదల

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 28, 29, 30వ తేదీల్లో నల్లగొండలో జరగనున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టరును శుక్రవారం ఎంఈఓ వరలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ నల్లగొండలోని లక్ష్మి గార్డెన్‌లో మూడు రోజుల పాటు జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల కార్యదర్శి లోక్యానాయక్, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, ఉమాశంకర్, మునీశ్వరీ, సూర్యకాంత, శోభ, శ్రీనయ్య, రాజ్యలక్ష్మి, భారతీ, శ్రీను, అరుణ, కృష్ణబాబు, రేణుక, కృష్ణవేణి, కేధారశ్వరాచారి తదితరులున్నారు.

డిజిటల్ క్లాసులను సద్వినియోగం చేసుకోండి


విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈఓ

మిర్యాలగూడ: సమగ్ర శిక్ష ఉపాధ్యాయులు సమ్మెలో ఉన్న విద్యార్థినులు డిజిటల్ క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ బాలునాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కేజీబీవీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ప్రభుత్వం అందించిన దుప్పట్లను ఆయన విద్యార్థులకు పంపిణీ చేశారు.